بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ   نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ   وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hadzrat Khalifatul Masih V 06.03.2020 (Telugu)**

## ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గొప్ప అనుచరులైన హజ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్ (రజి) సద్గుణముల విశ్వాసభరిత ప్రస్తావన

హజ్రత్ అమీరుల్ మొమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 06.03.2020 తేదీన - మస్జిద్ బైతుల్ ఫుతూహ్, మోర్డన్, ఇంగ్లాండ్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనా నంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి. గత జుమా ప్రసంగంలో నేను హజ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్ రజిను గూర్చి కొంత భాగాన్ని ప్రస్తావించాను. ఆ ప్రస్తావనలో మిగిలియున్న కొంత భాగాన్ని నేడు నేను ప్రస్తావించె దను. హజ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్‌ను గురించి రజియల్లాహు తాలా అన్‌హును మదీనాకు ముబల్లిఘ్ గా పంపబడినదని తెలుపుచు వారి సేవలను హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహు తాలా అన్‌హు ఈ విధముగా పేర్కొన్నారు. హజ్ యాత్ర ప్రారంభమైనది. అరబ్ దేశ నలుమూలల నుండి ప్రజలు హజ్ కొరకు మక్కాలో ప్రోగుకావడం ప్రారంభించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ అలవాటు ప్రకారం గుంపులుగా నిలబడి ఉన్నటువంటి ప్రజలను ఎక్కడ చూచినా వద్దకు వెళ్ళి వారికి ఏకేశ్వరవాదంను వినిపించేవారు. దేవుని రాజరికము గూర్చి శుభవార్తనందించేవారు. దౌర్జన్యము, దుష్టత్వము, పీడనము, దుర్మార్గము నుండి దూరముండాలని ఉపదేశించేవారు. ఇదే స్థితిలో హుజూర్ (స) మినా అనే లోయలో తిరుగుచుండగా మదీనా వాసులైన ఆరుగురు లేదా ఎడుగురు వ్యక్తులు వారికి కనిపించింరి. మీరు ఏ తెగకు చెందినవారని హుజూర్ (స) వారిని ప్రశ్నించిరి. అందుకు వారు ఖజ్‌రజ్ తెగకు చెందినవార మని సమాధానమిచ్చిరి. అప్పుడు హుజూర్ (స) యూదులకు మిత్రపక్షముగా వ్యవహరించు ఖజ్‌రజ్ తెగయేనా? అని మరల ప్రశ్నించిరి. అందుకు వారు అవును అని సమాధానమిచ్చిరి. కొద్ది సేపు మీరు ఇక్కడ కూర్చొని నా మాటలు వినగలరా?అని హుజూర్ (స) వారినడిగిరి. వారు ఇంతకు ముందు హుజూర్ (స)ను గూర్చి విని వున్నందున హుజూర్ (స) ప్రకటనల పట్ల తమ మనస్సులో కొంత ఆసక్తి కూడ ఉన్నందున వారు హుజూర్ (స) మాటను గౌరవిస్తూ వారి వద్ద కూర్చొని హుజూర్ (స) సందేశమును వినసాగిరి. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం వారితో ఇట్లనిరి. దేవుని రాజరికము మరొకసారి బహిర్గతం కానున్నది. ఇప్పుడు ప్రపంచం నుండి విగ్రహాలు తొలగించబడును. ఏకేశ్వరత్వం ప్రపంచములో స్థిరపర్చబడును. సత్యము, నిష్టాపరత ప్రపంచములో మరొకసారి ప్రజ్వరిల్లును. కావున మదీనా ప్రజలు ఈ వైభవోపేతమైన అనుగ్రహాన్ని స్వీకరించుటకు సిద్ధముగా ఉన్నారా? వారిట్లనిరి. మేము హుజూర్ (స) సందేశాన్ని విని, ప్రభావితులైనాము. ఇంకా ఇట్లనిరి. మీ బోధనలను మాత్రము మేము స్వీకరిస్తున్నాము కాని మదీనా వాసులు ఇస్లాం ధర్మమునకు శరణిమిచ్చుటకు సిద్ధముగా వున్నారా? లేదా? అనే విషయంను గూర్చి మేము మా స్వదేశానికి వెళ్ళి మా తెగవారితో సంప్రదింపులు జరిపి వచ్చే సంవత్సరము మేము మా తెగ వారి నిర్ణయాన్ని మీకు తెలియజేస్తాము. వీరు తిరిగి వెళ్ళిపోయిన తర్వాత తమ బంధువులకు, మిత్రువులకు వారి బోధనలను ప్రస్తావించడం ప్రారంభించారు. యూదులతో ఉన్న అనుబంధము వలన ఔస్ మరియు ఖజ్‌రజ్ తెగల వారు బైబిల్‌లోని భవిష్య వాణులను విని వుండిరి. యూదులు తమ కష్టాలను, బాధలను వారికి తెలియజేసినప్పుడు చివరిలో వారు మూసా ప్రవక్తను పోలినటువంటి ఒక ప్రవక్త అవతరించును, వారి అవతరణ సమయం కూడ సమీపంలో ఉన్నదని కూడ తెలియ జేసేవారు. వారు అవతరించిన తరువాత మరల మేము ప్రపంచముపై ఆధిక్యతను చాటెదమని, యూదుల శత్రువులు నాశనమైపో వుదరని కూడ తెలిపేవారు. మదీనా ప్రజలు ఆ హాజీల నుండి ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి అవతరణను గూర్చి విన్న తరువాత హుజూర్ (స) సత్యత వారి హృదయాలలో స్థిరపడిపోయింది. కావున మాకు యూదులు తెలిపినటువంటి ప్రవక్త వీరే కావచ్చునని వారు భావించసాగిరి. ఫలితముగా అనేక మంది నవయువకులు ఈ ప్రవక్తృత్వ సందేశమును విని ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం బోధనల సత్యతకు ప్రభావితులైయ్యారురి. పైగా యూదుల నుండి విన్నటువంటి భవిష్యవాణులు వారి విశ్వాసానికి, వారి నమ్మకానికి దోహదపడ్డాయి. అందువలన తరువాత సంవత్సరం మరల హజ్ యాత్రకు మదీనా వారు వెళ్ళారు. ఈ సంవత్సరం మదీనా నుండి 12 మంది ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ధర్మమును స్వీకరించాలనే ఉద్దేశ ముతో మదీనా నుండి బయలుదేరారు. వారిలో పది మంది ఖజ్‌రజ్ తెగకు చెందినవారు కాగా, ఇద్దరు మాత్రం ఔస్ తెగకు చెందినవారుండిరి. మినాలో వారు హుజూర్ (స)ను కలిసిరి. వారు హుజూర్ (స) చేతిపై తాము అల్లాహ్‌ను కాకుండా మరెవరిని ఆరాధించమని, తాము దొంగతనం చేయమని, తాము దుర్మార్గములు చేయమని, తాము తమ కుమార్తెలను హతమార్చమని, తాము పరస్పరం అసత్య ఆరోపణలు చేసుకోమని, దేవుని ప్రవక్త విషయంలో గాని, ఇతర సత్య బోధనల పట్ల అవిధేయతను ప్రదర్శించమని బైఅత్ ప్రతిజ్ఞ చేశారు.

వీరు తిరిగి మదీనాకు వెళ్ళిన తరువాత తమ తెగలో ఇంకా రెట్టింపు ఉత్సాహంతో ప్రచారం చేయడం ప్రారంభించారు. మదీనా గృహాల నుండి విగ్రహాలను తీసి బయట పడవేయడం మొదలయ్యేను. విగ్రహాల ముందు తలల వంచి నడిచేవారు, ఇకపై తలలు ఎత్తుకొని నడవడం ప్రారంభించారు. దేవుని ముందు తప్ప మరెవరి ముందు కూడ వారి

నుదటిలు వంగుటకు సిద్ధముగా లేకుండెను. శతబ్దాల స్నేహం, శతబ్దాల ప్రచారంతో వారు తీసుకరాని మార్పును ఇస్లాం కేవలం కొన్ని రోజులలోనే తీసుకరావడంను చూసి మదీనా యూదులు ఆశ్చర్యపోయారు. ఏకేశ్వరవాదం మదీనా ప్రజల హృదయాలలో స్థిరపడిపోతుండెను. ఒకరి తరువాత మరొకరు ముస్లిముల వద్దకు వచ్చి మీ ధర్మమును మాకు నేర్పించమని కోరేవారు. కాని మదీనాకు చెందిన నూతన ముసల్మానులకు స్వయముగా ఇస్లాం బోధనలను గూర్చిన పరిజ్ఞానం పూర్తిగా లేకుండెను. పైగా మదీనాలో వందలు మరియు వేల సంఖ్యలో ఆసక్తి గల ప్రజలకు ఇస్లాం బోధనలు బోధించుటకు సరిపడ సంఖ్యలో ముస్లిములు లేకుండెను. అందువలన వారు మక్కాకు ఒక వ్యక్తి పంపించి, ఒక ప్రచారకుడిని పంపగలరని దరఖాస్తు చేసుకొనగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎబిసీనియా నుండి తిరిగి వచ్చిన అనుచరుడైన హ(జ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్ (రజి)ను ఇస్లాం ప్రచారము కొరకు మదీనాకు పంపిరి. ముస్అబ్ రజియల్లాహు అన్హు మక్కా నుండి ఇస్లాం ప్రచారం కొరకు బయటికి పంపిన మొదటి ముబల్లిఘ్‌గా పేరుపొందిరి.

ప్రస్థానం చేయుటకు అనుమతి లభించగా హుజూర్ (స) స్వయముగా మదీనాకు చేరుకున్నారు. మదీనా ప్రస్థానం తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హ(జ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్ మరియు హ(జ్రత్ అబూ అయ్యూబ్ అన్సారీల మధ్య సోదరబాంధవ్యంను నెలకొల్పారు. హ(జ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్ రజి బదర్ మరియు ఉహద్ యుద్ధాలలో పాల్గొన్నారు. బదర్ మరియు ఉహద్ యుద్ధాలలో ముహాజిర్ల పతాకము హ(జ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్ వద్దనే ఉండెను. బదర్ యుద్ధములో ముహాజిర్ల పెద్ద పతాకమును రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం స్వయముగా హ(జ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్‌కు అప్పగించారు.

హ(జ్రత్ ముస్అబ్‌బిన్ ఉమైర్ ఉహద్ యుద్ధములో వీరమరణం పొందారు. ఉహద్ యుద్ధము రోజున హ(జ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ముందుట యుద్ధం చేస్తుండిరి. అలా యుద్ధం చేస్తుండగా అమరులైరి. వీరిని ఇబ్నే ఖమియ్యా హతమార్చిరి. చరిత్రలో ఈ విధముగా గలదు. ఉహద్ యుద్ధము రోజున పతాకము పట్టుకున్న హ(జ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్ పతాక రక్షణ హక్కును అత్యుత్తమ రీతిలో చెల్లించారు. ఉహద్ యుద్ధ రోజున హ(జ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్ రజియల్లాహు అన్హు పతాకమును చేత పట్టుకొనిరి. గుర్రముపై యుద్ధము చేస్తున్న ఇబ్నే ఖమియ్యా మెరుపుదాడి చేస్తూ హ(జ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్ రజియల్లాహు తాలా పతాకము పట్టుకున్నటు వంటి కుడి భుజంపై బలంగా ఖడ్గంతో దాడి చేసి భుజాన్ని వేరు చేసెను. అప్పుడు హ(జ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్ **వమా ముహమ్మదున్ ఇల్లా రసూల్ ఖద్ ఖలత్ మిన్ ఖబ్‌లిహి (రుసుల్** అనే సూక్తిని పఠించసాగిరి. ఆ తరువాత పతాకమును ఎడమ చేతితో పట్టుకొనెను. ఇబ్నే ఖమియ్యా ఎడమ భుజంపై కూడ దాడి చేసి దానిని కోసివేయగా, వారు రజి తమ రెండు మొండి భుజాల ద్వారా పతాకమును తమ చాతికి అధిమిచేస్తూ పట్టుకొనిరి. ఆ తరువాత ఇబ్నే ఖమియ్యా మూడవ సారి భర్చితో దాడి చేసెసి, హ(జ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్ రజియల్లాహు చాతిలో భర్చిని దింపగా అది విరిగిపోయెను. ఫలితముగా హ(జ్రత్ ముస్అబ్ వెంటనే కుప్పకూలిపోయారు. వీరమరణం పొందిన నాటికి హ(జ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్ రజి వయస్సు 40 సంవత్సరాలు లేదా అంతకు కొంత మించి ఉండెను.

పతాకమును మరొక ముస్లిం వెంటనే ముందుకు వచ్చి పట్టుకొనెను. కాని ముస్అబ్ బిన్ ఉమైర్ రూపురేఖలు, వస్త్రాధరణ ఇంచు మించు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంతో పోలి ఉన్నందున ఇబ్నే ఖమియ్య బహుశా అతడు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను హతమార్చితినని భావించి లేదా ముసల్మానుల శక్తిని బలహీనపర్చుటకు లేదా మోసం చేయుటకు ఉద్దేశపూర్వకముగానే నేను ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను హతమార్చినానని ముస్అబ్ బిన్ ఉమైర్ రజి వీరమరణం పొందుతూ నేలకు ఒరుగుచున్నప్పుడు గట్టిగా అరవడం మొదలుపెట్టెను. ఈ అరుపుల వలన ముసల్మానులలో ఉన్నటువంటి కొద్ది పాటి ధైర్యం కూడ సన్నగిల్లడం ప్రారంభమైంది. పైగా సైన్యం మొత్తం చెల్లాచెదురైంది. ఉహద్ యుద్ధములో ముసల్మానులు ధైర్యం కోల్పోవుటకు ఈ ఘటన కూడ ఒక కారణమయ్యింది. కాని తరువాత అందరు ఏకమయ్యారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హ(జ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్ పార్థివ దేహము వద్దకు చేరినప్పుడు వారి శవం వెల్లకిలా పడి ఉండెను. అప్పుడు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారి వద్ద నిలబడి **మినల్ మోమినీన రిజాలున్ సదఖూ మా అహదు లిల్లాహి అలైహి ఫమిన్‌హుం మన్ ఖజా నహబహు వ మిన్‌హుం మిన్ యంతజిరు వమా బద్దలూ తబ్‌దీలా** అనే సూక్తిని పఠించిరి. అనగా విశ్వాసులలో కొందరు అల్లాహ్‌తో చేసిన వాగ్దానమును పూర్తి చేసి చూపారు. కావున వీరిలో కొందరు తమ మొక్కుబడులను నెరవేర్చిన వారు కూడ గలరు. వారిలో మరి కొందరు వేచి యున్నారు. వారు తమ విధానంలో ఏమాత్రం మార్పు చేసుకో లేదు. ఆ తరువాత నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం మరల ఇలా తెల్పిరి. ఇన్న రసూలుల్లాహి యష్అదు ఇన్నకుముష్షుహదాఅ ఇందల్లాహి యౌమల్ ఖియామతి. అనగా ప్రళయ దినమున కూడ మీరు దేవుని సన్నిధిలో అమరులేనని దేవుని ప్రవక్త సాక్షిమిస్తున్నాడు. ఆ తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులను ఉద్దేశిన్తూ వీరిని సందర్శించుకోండి, వీరికి సలాంలు తెలుపండి. నా ప్రాణాలు అరచేతిలో ఉన్నటువంటి దేవునిపై ప్రమాణం! ప్రళయ దినము వరకు వీరికి ఎవరు సలాంలు తెల్పినను వీరు వారికి తిరిగి సమాధానమునిచ్చెదరు అని తెల్పిరి.

హ(జ్రత్ అలీ బిన్ అబూ తాలిబ్ ఇలా ఉల్లేఖించారు. నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెల్పిరి. ప్రతి ప్రవక్తకు అల్లాహ్ తాలా 7గురు అత్యంత గౌరవ ప్రధాన మిత్రులను అనుగ్రహించాడు. బహుశా పర్యవేక్షులను ఇచ్చారని తెలిపి యుండ వచ్చును. ఇంకా ఇట్లనిరి. కాని అల్లాహ్ తాలా నాకు 14 మంది పర్యవేక్షకులను అనుగ్రహించెను. అందుకు వారు ఎవరని మేము వేడుకొనగా, హుజూర్ (స) ఇలా తెల్పిరి. నా ఇద్దరు మనుమలు, జాఫర్, హంజా, అబూబకర్, ఉమర్, ముస్అబ్ బిన్ ఉమైర్, బిలాల్, సల్మాన్, మిఖ్దాద్ , అబూ జర్, అమ్మార్, అబ్దుల్లాహ్ బిన్ మస్ఊద్.

హ|జ్రత్ ఆమిర్ బిన్ రబిఅ ఇలా ఉల్లేఖించారు. వారి తండ్రి ఇలా తెలిపేవారు. హ|జ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్ విశ్వసించిన నాటి నుండి ఉహద్ యుద్ధంలో వీరమరణం పొందు వరకు నాకు మిత్రులుగా, మంచి స్నేహితుడిగా ఉన్నారు. వారు మాతో పాటు రెండు ప్రస్థానములలో ఎబిసీనియా కు వెళ్లిరి. ముహాజిర్లలో వారు నా సన్నిహితులు. వారి కంటే ఎక్కువ ఉత్సాహంగా ఉండేవారిని గాని, అతని వలే తక్కువ భేదాభిప్రాయాలు ఉన్న వ్యక్తిని గాని నేను మరెవరిని చూడలేదు.

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉహద్ యుద్ధం నుండి మదీనాకు చేరుకున్న తరువాత హుజూర్ (స) హ|జ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్ గారి భార్య అయినా హమ్నా బిన్త్ జహష్ను కలిసారు. అనుచరులు ముందుగా వారికి వారి సోదరుడైన హ|జ్రత్ అబ్దుల్లాహ్ బిన్ జహష్ వీరమరణంను గూర్చి తెలియజేయగా, వారు ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహిరాజీవూన్ అని పలికిరి. మరియు వారి క్షమాపణ కొరకు దుఆ చేసిరి. ఆ తరువాత వారికి అనుచరులు వారి మామయ్య హ|జ్రత్ హంజా గారి వీరమరణంను గూర్చి తెలియపర్చగా వారు మరల ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజీవూన్ అని పలికి వారి క్షమాపణ కొరకు దుఆ చేసిరి. ఆ తరువాత అనుచరులు వారికి వారి భర్త హ|జ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్ గారి వీరమరణంను గూర్చి తెలియజేయగా, వారు నిస్పృహ చెందిన స్థితికి చేరుకొనిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆమే ఆ స్థితిని చూసి మహిళల కోసం వారి భర్తలు ఒక ప్రత్యేక స్థాయిని, స్థానమును కల్గియుంటారు అని తెల్పిరి.

ఇక్కడితో హ|జ్రత్ ముస్అబ్ రజి ప్రస్తావన ముగిసింది. ఇన్షా అల్లాహ్ తరువాత జుమాలో మరొక అనుచరుడి ప్రస్తావన కొనసాగును.

ఇప్పుడు నేను ప్రస్తుతం వ్యాపిస్తున్న అంటువ్యాధిని గూర్చి అనగా కరోనా వైరస్ను గూర్చి ప్రజలకు తెలియజేయ దలచితిని. ప్రభుత్వాలు, అధికార వర్గాల తరపున పదే పదే ప్రకటనలు వెలువడుచున్నాయి. ఆయా ముందు జాగ్రత్తల సూచనలను మనమందరము పాటించవలెను. కొన్ని హెూమియోపతి మందులను నేను చాలా రోజుల క్రితమే హెూమిపతి వైద్యులను సంప్రదించి ముందు జాగ్రతగా వాడుకోవాలని సూచించాను. వాటిలో కొన్ని చికిత్సకు చెందినవి కూడ గలవు. వాటిని తప్పకుండా ఉపయోగించాలి. ఇదొక సూచన ప్రాయమైన వైద్యం. అంతేగాని వందశాతానికి చెందిన వైద్యమని గాని, హెూమియోపతి వారికి ఈ వైరస్ను గూర్చి తెలుసు అనిగాని మనం ఖచ్చితముగా చెప్పలేము. అల్లాహ్ తాలా వీటి ద్వారా కూడ స్వస్థత చేకూర్చుగాక! కావున ఈ మందులను తప్పకుండా ఉపయోగించాలి. కాని ప్రకటనలు చేస్తున్నట్లుగా వీటి ఉపయోగంతో పాటు తగు జాగ్రతలు కూడ తప్పకుండా తీసుకోవాలి. ఈ విషయంలో తీసుకోవలసిన మొదటి జాగ్రత సమూహా ప్రదేశాల నుండి సాధ్యమైనంత వరకు దూరముగా ఉండాలి. అదే విధముగా మస్జిద్కు వచ్చువారు కూడ తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. ఒకవేళ లోలోపల జ్వరం వస్తున్నప్పటికి, లేదా శరీరం శక్తిని కోల్పోవుచున్నట్లు అనిపించిన కూడ లేదా తుమ్ములు, జలుబు వంటివి ఉన్నచో మస్జిద్కు రాకపోవడం మేలగును. మస్జిద్కు కూడ కొన్ని హక్కులు గలవు. అంటు వ్యాధులు ఉన్నటువంటి ఏ వ్యక్తి కూడ మస్జిద్కు రాకపోవడమే మస్జిద్ హక్కును చెల్లించడం అనబడును. ఏదేని అంటువ్యాధి ఉన్నటు వంటి వ్యక్తులు మస్జిద్కు రాకూడదు. ప్రత్యేకించి నేటి రోజులలో మరియు సాధారణ రోజులలో కూడ తుమ్ములు వచ్చినప్పుడు చేతిని అడ్డుగా పెట్టుకోవలెను. లేదా దస్తిని అడ్డుగా పెట్టుకోవలెను. నేను చెప్పినట్లు ఈ రోజులలో జాగ్రత్తలు తీసుకోవడం చాలా ముఖ్యము. ఈ రోజులలో తగు ముందు జాగ్రతలు తీసుకోవాలి. చేతులను, ముఖమును ఎల్లప్పుడు శుభ్రముగా ఉంచుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. ఒకవేళ చేతులు మలినముగా ఉన్నచో ముఖముపై వ్రాసుకోకూడదు. చేతులను ఎల్లప్పుడు శుభ్రముగా ఉంచుకోవాలి. కడుక్కోవాలి. కాని ముసల్మానులు అనగా మనము ఒకవేళ ఐదు పూటల నమాజ్ సల్పువారమైనచో క్రమం తప్పకుండా వజూ చేసుకొను వారమైనచో ముక్కులో నీళ్ళు పీల్చుకొని వదులుచు ముక్కును శుభ్రం చేసుకున్నచో ఇలా సరైన విధముగా వజూ చేసుకున్నచో ఈ శుభ్రత మనకు ఒక గొప్ప ఉన్నత ప్రామాణికముగా నిలుచును. ఇది సానిటైజర్స్ కొరతను పూరించును. మొత్తానికి వజూ చేసుకున్నచో, సరైన పద్ధతిలో వజూ చేసుకున్నచో పూర్తి శుభ్రత ఉంటుంది. వజూ చేసుకొని నమాజ్ సల్పినచో అది ఆధ్యాత్మిక పరిశుభ్రతకు కారణమవుతుంది. ప్రత్యేకించి నేడు చాలా దుఆలు చేయవలసిన అవసరమున్నది. అందుకే దుఆల వైపు చాలా శ్రద్దను చూపవలెను. మస్జిద్ల హక్కులను గూర్చి నేను ప్రస్తావించినప్పుడు ఈ విషయాన్ని కూడ ప్రస్తావించదలిచాను. అదేమనగా ప్రత్యేకించి చలి కాలంలో మరియు సాధారణముగా మస్జిద్కు ఎక్కువగా పైతాపులు అనగా సాక్సులు వేసుకొని వస్తుంటారు. అట్టి సాక్సులను కూడ ప్రతీరోజు మార్చుకోవాలి. వాటిని మంచిగా ఉతికి ఆరవేసుకోవాలి. సాక్సుల నుండి లేదా పాదాల నుండి వాసన వస్తున్నచో ప్రక్కన నమాజ్ సల్పువారికి దుర్వాసన వస్తుంది. లేదా వెనుక వరుసలో ఉన్నవారు సజ్దా చేయునప్పుడు వారికి దుర్వాసన వస్తుంది. ఈ విషయంలో ప్రత్యేకముగా తగు జాగ్రతలు తీసుకోవాలి. మస్జిద్కు వస్తున్నప్పుడు సువాసనలు రాసుకొని రాగలరనే ఆదేశం గలదు. పచ్చి మాంసంను తీసుకొని మస్జిద్ ముందు నుండి వెళ్ళకూడదని కూడ హ|జ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశించారు. దాని ద్వారా కూడ అక్కడ ఉన్నవారికి దుర్వాసన వచ్చే అవకాశం గలదు. కావున వాతవరణ శుభ్రతతో పాటు, వ్యక్తిగత శుభ్రత కూడ ఒక నమాజ్ సల్పువారికి చాలా ముఖ్యం. ఇటువైపు ప్రత్యేకమైన శద్ధను కనబర్చాలి. అంతమాత్రమున ఈ కారణంతో మస్జిద్కు రావడమే మానివేయకూడదు. తమ ఆరోగ్య పరిస్థితులను చూసుకొని తమ మనస్సు నుండి అభిప్రాయమును సేకరించవలెను. అల్లాహ్ తాలా మనస్సును చూస్తాడనే విషయాన్ని ఎల్లప్పుడు గుర్తుంచుకోవాలి. కావున ఒకవేళ ఎవరైన అనారోగ్యమునకు గురైనచో అది ఏం జబ్బు అని వైద్యున్ని సంప్రదించి నిర్ధారించుకున్న తరువాత ఒకటి రెండు రోజులు జాగ్రత్తలు తీసుకొని ఆ తరువాత కలుసుకోవడం ఉత్తమమం. కరచాలం చేసినచో ఆత్మీయత అభిమానాలు పెరుగుతాయని అంటు ఉంటారు. కాని నేటి అంటు వ్యాధుల

కాలంలో కరాచాలం చేయకుండా ఉండడమే మేలు.

వీరు అల్లాహ్ తాలా ఆదేశాలను ఆచరించుటకు సిద్ధముగా లేరు. అయినా కూడ ఈ అంటువ్యాధి, ఈ జబ్బు వారిని ఇటు అల్లాహ్ తాలా ఆదేశాల వైపు దృష్టి మళ్ళించింది. కావున ఇకపై వీరు అల్లాహ్ వైపు శ్రద్ధ చూపునట్లు అల్లాహ్ చేయును గాకా!, అల్లాహ్ తాలా ఆదేశాలను వీరు విభేదిస్తుంటారు. మనం ప్రేమతో, అప్యాయతతో వారికి ఇస్లాంలో సలాం చేయడం తప్ప పురుషులు స్త్రీలతో, స్త్రీలు పురుషులతో కరాచాలం చేయుటకు అనుమతి లేదని నచ్చజెప్పినప్పుడు వారు హేళన చేసేవారు. కాని నేడు ప్రభుత్వ కార్యాలయాలలో, వివిధ సంస్థలలో కరాచాలం చేయుటను ఎంతో కఠినముగా వ్యతిరేకిస్తున్నారనే వార్తలు తెలుస్తున్నాయి. మూ బోధనలు ఇలా ఉన్నాయని మనం ఎంతో ప్రేమగా సున్నితముగా తెలియజేసేవారము. కాని ఇప్పుడు వీరు కరోనా వైరస్ భయంతో చాలా జాగ్రతలు పాటిస్తున్నారు. ఇలా జాగ్రత్తలు పాటించేటప్పుడు కనీసం మానవత్వంతో కూడ ఆలోచించడం లేదు. మొత్తానికి ఈ వైరస్ వారి సంస్కరణకు ఒక పునాదిలా నిలిచింది. నేను ముందుగా తెల్పినట్లుగా ఈ సంస్కరణ వారిని అల్లాహ్ తాలా వైపు తీసుకెళ్ళునది కావలెను. ఈ వైరస్ ఏ ఏ దేశాలలో వ్యాపిస్తుందో, ఏ స్థాయిలో వ్యాపిస్తుందో, అల్లాహ్ తాలా ఈ వైరస్ ద్వారా ఏమి కోరుకుంటున్నాడో అల్లాహ్‌కే తెలియును. కాని ఈ వ్యాధి మాత్రం దేవుని ఆగ్రహం వలన వ్యాపిస్తుంది. ఈ కాలంలో అనేక రకాల అంటువాధులు, భూకంపాలు, తూఫాన్‌లు, విచిత్రమైన జబ్బులు వస్తున్నాయి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అవతరణ తరువాత ఈ విపత్తులు చాలా ఎక్కువగా బహిర్గతమవుచున్నాయి. కావున అల్లాహ్ తాలా విధి ఆటలోని దుష్పరిణామాల నుండి కాపాడబడుటకు అల్లాహ్ తాలా ఆస్థానంలో మోకరిల్లుట చాలా అనివార్యము. ప్రతీ అహ్మదీయుడు ఈ రోజులలో ప్రత్యేకించి దుఆలు చేయవలెను. తమ బాహ్యాంతరాలను చక్కదిద్దుకొనుటకు అన్ని విధాలుగా ప్రయత్నించవలెను. ప్రపంచీకుల కొరకు కూడ దుఆలు చేయవలెను. అల్లాహ్ తాలా వారికి మార్గదర్శనం చూపుగాకా!, దేవున్ని మరిచిపోయి ప్రాపంచికతలో అధికముగా లీనమవడంకు బదులుగా తమ సృష్టికర్తను గుర్తించు వారలను చేయుగాకా!.

ఇప్పుడు నేను కొన్ని పరోక్ష అంత్యక్రియ అనగా జనాజ నమాజ్‌లను చదువించెదను. ముందుగా చి॥ తంజీల్ అహ్మద్ బట్ తండ్రి అఖీల్ అహ్మద్ బట్ గారిది. పొరుగున ఉంటున్నటు వంటి మహిళ ఫిబ్రవరి 27న ఎంతో క్రూరముగా హత్య చేసెను. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజీవూన్. మౌల్వీల ఫత్వాల వలన పాకిస్తాన్‌లో ఏదో ఒక కారణంతో అహ్మదీయులను చాలా తెలికగా హత్యలు చేస్తున్నారు. ఈ హత్య కూడ ఆ కోవకు చెందినదే. ఈ కారణం చేతనే నేను ఈ చిరంజీవిని అమరులలో పరిగణిస్తున్నాను. కారణం ఏమైనను మొత్తానికి అహ్మదీయులపైన ఉన్నటు వంటి ఈర్ష, అసూయల వలన ఈ హత్య జరిగింది. చి॥ తంజీల్ అహ్మద్ నవంబర్ 20, 2020న లాహోర్‌లో జన్మించాడు. ఈ బాలుడు తహ్‌రీఖే వఖ్ఫే నౌలో పాల్గొన్నాడు. నమాజ్ సల్పుటకు ఎంతో శ్రద్ధతో, క్రమం తప్పకుండా మస్జిద్‌కు వెళ్ళేవాడు. అల్లాహ్ తాలా అతనిని తన ప్రేమ భరితమైన ఆశ్రయంలో చోటునిచ్చు గాకా!, హంతకులకు కఠిన శిక్ష విధించుగాకా!, తల్లి దండ్రులకు సహనం ఓర్పు అందించుగాకా!

రెండవ జనాజ బ్రిగేడియర్ బషీర్ అహ్మద్ మాజి జిల్లా అధ్యక్షులు రావల్‌పిండి గారిది. వీరు డాక్టర్ ముహమ్మద్ అబ్దుల్లాహ్ గారి కుమారులు. ఫిబ్రవరి 16న రావల్ పిండిలో 87 సంవత్సరాల వయస్సులో మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజీవూన్.

మూడవ జనాజ నమాజ్ డాక్టర్ హమీదుద్దీన్ గారిది. వీరు 121 జీమ్. బే, గక్వాల్ ఫైస్లాబాద్‌కు చెందినవారు. వీరు 29 ఫిబ్రవరి 2020న మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. అల్లాహ్ తాలా వీరి ఆత్మకు శాంతిని చేకూర్చుగాకా, వీరి స్థాయిని పెంచుగాకా!, వీరిపై కరుణించుగాకా!, వీరి వారసులకు కూడ విధేయతతో కూడిన తమ బైఅత్ హక్కులను చెల్లించు భాగ్యమును కల్పించుగాకా!

*(Summary: Office Nashr-o-Isha'at, ranslation: Incharge Telugu Desk)*

BOOK POST (PRINTED MATTER)

| From, | To, |
|---|---|
| ........................................ | ........................................ |
| ........................................ | ........................................ |
| ........................................ | ........................................ |
| ........................................ | ........................................ |